# ఝూటా పార్టీ నాయకుల మాటలు నమ్మొద్దు

- సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- మళ్లీ ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..
- సంక్షేమం, అభివృద్ధి చూసి ఓటెయ్యండి
- బీఆర్‌ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి



కొత్తపేట గ్రామంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



మల్లారంలో వలగొడుగుతో ప్రచార ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 4 : ఐదేండ్లకోసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే ఝూటా పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి చెప్పే అబద్ధాలు నమ్మవద్దని బీఆర్‌ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పిలుపునిచ్చారు. రూరల్ మండలంలోని ముత్తకుంట, కొత్తపేట, మల్కాపూర్ తండా, గాంధీనగర్ తండా, మల్లారం, ధర్మారం(ఎం), ధర్మారం తండా, చక్రధర్‌నగర్ తండా గ్రామాల్లో రూరల్ బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్‌లతో కలిసి శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ పాలకులు ప్రజాసంక్షేమాన్ని విస్మరించి, తమ స్వార్థ ప్రయోజనాల కోసం పాకులాడారని విమర్శించారు. సీఎం పదవి కోసం పాకులాడడంతో ముగ్గురిని మార్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పచ్చని తెలంగాణను నాశనం చేయడానికే కాంగ్రెస్ పార్టీలో చేరాడని ఆరోపించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో 24 గంటల పాటు కరెంట్ సరఫరా చేస్తే.. రేవంత్‌రెడ్డి రైతులకు 3 గంటల కరెంట్ సరిపోతుందని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఇక బీజేపీ.. మతాన్ని అడ్డంపెట్టుకొని రాజకీయం చేస్తున్నదని మండిపడ్డారు. తాను రూరల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

**బాజిరెడ్డికి ఘన స్వాగతం..**

ఆయా గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన బాజిరెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు, బోనాలతో స్వాగతం పలికారు. కొత్తపేటలో మహిళలు బోనాల కుండలపై జై కేసీఆర్, జై గోవన్న, జై తెలంగాణ, కారు గుర్తుకే మన ఓటు అని రాసిన నినాదాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, ఎంపీపీలు అనూషా ప్రేమ్‌దాస్, లతా కన్నీరాం, జడ్పీటీసీ బొల్లెంక సుమలత గోపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బాగారెడ్డి, గోపాల్‌రెడ్డి, అంకల గంగాధర్, శ్రీనివాస్‌గౌడ్, నరాల సుధాకర్, కలిగర శ్రీనివాస్‌రావు, సర్పంచులు లావణ్య, జలంధర్‌గౌడ్, నగేశ్, హరిచంద్‌నాయక్, సునీతా రాంగోపాల్‌రెడ్డి, గంగారాం నాయక్, అనూషా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడికి అభినందన



క్రీడాకారుడు అనిల్‌ను సన్మానిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి, నవంబర్ 4 : మండలంలోని మెంట్రాజ్‌పల్లికి చెందిన యువకుడు అలుల్ల అనిల్ 45వ సీనియర్ జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 8వ తేదీ నుంచి జమ్ముకశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్ బక్షి స్టేడియంలో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నాడు. అనిల్‌ను రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శనివారం అభినందించి సన్మానించారు. రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ నవీన్, ఉపాధ్యక్షులు శోభన్‌బాబు, అభిషేక్‌గౌడ్, చిన్నికృష్ణ, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, సెక్రటరీ గంగామోహన్, వాలీబాల్ సెక్రటరీ మల్లేశ్‌గౌడ్, నిజామాబాద్ స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ నీరజ, గన్నారం పీఈటీ ఎడ్ల సురేశ్, కోచ్ నరేశ్ క్రీడాకారుడు నరేశ్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్, ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు చింత శ్రీనివాస్‌రెడ్డి, మెంట్రాజ్‌పల్లి ఉపసర్పంచ్ రెడ్డిపల్లి రాజలింగం, అంబర్‌సింగ్ పాల్గొన్నారు.

## బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

డిచ్‌పల్లి, నవంబర్ 4 : రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లిలో శనివారం విలేకరులతో మాట్లాడారు. రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దిన బాజిరెడ్డి గోవర్ధన్‌ను అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ఈనెల 10 నుంచి డిచ్‌పల్లి మండలంలో బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు.

## బీఆర్‌ఎస్ కార్యాలయం ప్రారంభం

జక్రాన్‌పల్లి, నవంబర్ 4 : మండలంలోని బ్రాహ్మణ్‌పల్లిలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని జడ్పీటీసీ సభ్యురాలు తనూజా శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కుంచాల విమలారాజు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముస్కు తిరుపతిరెడ్డి, సర్పంచ్ లతా దేవరాజ్, ఎంపీటీసీ సభ్యుడు పోత రాజు, శ్రీపతి శేఖర్, క్రాంతి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

జక్రాన్‌పల్లి, నవంబర్ 4 : ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు తదితర వస్తువులను అక్రమంగా తరలించకుండా పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. మండలంలోని సికింద్రాపూర్ జాతీయ రహదారిపై పోలీసులు శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. పోలీసుల వెంట ఎంపీవో యూసుఫ్‌ఖాన్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

ఇందల్వాయి, నవంబర్ 4 : మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీలో జీపీ కార్మికుడిగా పనిచేసే దర్శనం సాయిలు గుండెపోటుతో శుక్రవారం మృతిచెందాడు. సర్పంచ్ లోలం సత్యనారాయణతోపాటు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు లావణ్య మోహన్, దశరథం, గంగాధర్, రాజమోహన్, శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.

# బాజిరెడ్డి వెంటే మేమంతా..

పలు కుల సంఘాల తీర్మానం



బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపుతున్న సిరికొండ మండలం చీమన్‌పల్లి గ్రామస్తులు

ధర్పల్లి/ సిరికొండ/ ఇందల్వాయి/ జక్రాన్‌పల్లి, నవంబర్ 4 : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ వెంటే తామంతా ఉంటామని నియోజకవర్గంలోని పలు కుల సంఘాల సభ్యులు శనివారం తీర్మానం చేశారు. ధర్పల్లి మండలంలోని దుబ్బాకకు చెందిన గంగపుత్ర సంఘం సభ్యులు బాజిరెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోతి శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ పెండ గంగాధర్‌కు తీర్మాన పత్రాన్ని అందజేశారు. సిరికొండ మండలం చీమన్‌పల్లిలోని అన్ని కుల సంఘాల సభ్యులు సర్పంచ్ క్యాతం శివారెడ్డి ఆధ్వర్యంలో బాజిరెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బన్సీనాయక్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు బుక రాజు, నాయకులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలోని రజక సంఘం సభ్యులు బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మాన కాపీని ఎంపీపీ రమేశ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దాసుకు అందజేశారు.

జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామ వడ్డెర సంఘం సభ్యులు, గ్రామస్తులు మాజీ జడ్పీటీసీ సూర్యసురేశ్ బుజ్జి ఆధ్వర్యంలో బాజిరెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు.



బీఆర్‌ఎస్ నాయకులకు తీర్మాన కాపీని అందజేస్తున్న దుబ్బాక గంగపుత్ర సంఘం సభ్యులు

## నామినేషన్ కోసం విరాళాలు అందజేత



బాజిరెడ్డిని సన్మానించి విరాళం అందజేస్తున్న కొత్తపేట గౌడ సంఘం సభ్యులు

నిజామాబాద్ రూరల్, నవంబర్ 4 : రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌పై అభిమానంతో నామినేషన్ ఖర్చుల కోసం పలువురు శనివారం విరాళాలు అందజేశారు. కొత్తపేట గౌడసంఘం సభ్యులు రూ.10వేలు, మల్కాపూర్ తండాకు చెందిన బీఆర్‌ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు బానోత్ గోపాల్ రూ.5,116 విరాళం అందజేశారు.

# అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి



సమావేశంలో మాట్లాడుతున్న ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్

ఇందల్వాయి, నవంబర్ 4 : గ్రామాల్లో అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ధర్పల్లి జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. మండలంలోని గన్నారం గ్రామ పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ సంఘ సభ్యులతో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. తొమ్మిదేండ్లలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని అన్నారు. ముదిరాజ్ సంఘ సభ్యులు రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలుపడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గన్నారం కమాన్ వద్ద టీ షాపులో రైతులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలపై వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమేశ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చిలువేరి గంగదాస్, రైతుబంధు సమితి మండల కో-ఆర్డినేటర్ మోహన్‌నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ పాశంకుమార్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మొచ్చ గోపాల్, సీనియర్ నాయకులు ఆరెట్టి రఘు, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.